


# బ్రదుకుదినములన్నియు

**దేవుని పరిశుద్ధ నామమునకు మహిమ కలుగును గాక !**

**ప్రియ సహోదరుడా, సహోదరి ఈ లోకములో మన బ్రతుకు దినములన్నియు కష్టముతోను, నష్టముతోను, ఇబ్బందితోను మరియు ప్రయాసతోను గడుపుతున్నాము. కొందరయితే వారి బ్రతుకుదినములన్నియు FACEBOOK,TWITTER AND WATSAPP లతో గడుపుతున్నారు.అయితే సృష్టికర్త అయిన దేవుడు మనలను ఎంతో ప్రేమించినాడు .మన సంతోషం కోసం ఆయన ప్రాణం పెట్టినాడు .కాని మనమే...................? . దేవుడు మన బ్రతుకు దినములు ఎలాగు వుండాలనుకుంటున్నాడో ఒక సారి చూద్దాం ! ఈ lent లేక ఉపవాస దినాలు ప్రతిష్ఠిత దినాలు, వ్రత దినాలు అని మరువకూడదు.**

1. *బ్రతుకు దినములన్నియు దేవునికి ప్రతిష్ఠితముగా వుండాలి :*

   **1 Samuel(మొదటి సమూయేలు) 1:28 -** కాబట్టి నేను ఆ బిడ్డను యెహోవాకు ప్రతిష్ఠించుచున్నాను; **తాను బ్రదుకు దినములన్నిటను వాడు యెహోవాకు ప్రతిష్ఠితుడని చెప్పెను**. అప్పుడు వాడు యెహోవాకు అక్కడనే మ్రొక్కెను.

2. *బ్రదుకుదినములన్నియు యెహోవా ధర్మ శాస్త్రము చదువు చుండవలెను :*

   **Deuteronomy(ద్వితీయోపదేశకాండము) 17:20 -** తాను తన సహోదరులమీద గర్వించి, యీ ధర్మమును విడిచిపెట్టి కుడికిగాని యెడమకు గాని తాను తొలగక యుండునట్లు తన దేవుడైన యెహోవాకు భయపడి యీ ధర్మశాస్త్ర వాక్యములన్నిటిని యీ కట్టడలను అనుసరించి నడువ నేర్చుకొనుటకు అతడు **తాను బ్రదుకుదినములన్నిటను ఆ గ్రంథమును(ధర్మశాస్త్రము) చదువు చుండవలెను.**

3. *బ్రతుకుకాలమంతయు దేవుని కీర్తించాలి :*

   Psalms(కీర్తనల గ్రంథము) 146:2 - నా జీవితకాలమంతయు నేను యెహోవాను స్తుతించెదను **నేను బ్రతుకుకాలమంతయు నా దేవుని కీర్తించెదను**.




4. *బ్రదుకుదినములన్నియు సంతోష ముగా ఉండవలెను:*

Ecclesiastes(ప్రసంగి) 11:8 - ఒకడు చాలా సంవత్సరములు బ్రదికినయెడల చీకటిగల దినములు అనేకములు వచ్చునని యెరిగియుండి **తాను బ్రదుకుదినములన్నియు సంతోష ముగా ఉండవలెను, రాబోవునదంతయు వ్యర్థము.**

**పైన చెప్పిన విధముగా మన బ్రదుకుదినములన్నియు** గనుక **దేవునికి ప్రతిష్టితముగా జీవిస్తూ, వాక్యమును ధ్యానిస్తూ మరియు దేవునిని కీర్తిస్తూ వుంటే మన జీవితములో దేవుడు ఏమి కార్యములు చేస్తాడో చూద్దాం.**

a. ఏ మనుష్యుడును మన యెదుట నిలువలేక యుండును:

Joshua(యెహోషువ) 1:5 - **నీవు బ్రదుకు దినములన్నిటను ఏ మనుష్యుడును నీ యెదుట నిలువలేక యుండును**; నేను మోషేకు తోడై యుండినట్లు నీకును తోడైయుందును.

b. **బ్రదుకుదినములన్నియు కృపాక్షేమములే మన వెంట వచ్చును:**

Psalms(కీర్తనల గ్రంథము) 23:6 - **నేను బ్రదుకు దినములన్నియు కృపాక్షేమములే నా వెంట వచ్చును** చిరకాలము యెహోవా మందిరములో నేను నివాసము చేసెదను.

హెచ్చరిక

**మనము మన బ్రతుకు దినములు పైన చెప్పిన విధముగా కాక సాతాను వేసిన వలలో(INTERNET) పడి (FACEBOOK ,TWITTER & WATSAPP) లతో గడుపుతుంటే .......!**

చివరకు ............. **ప్రయాసము** మాత్రమే మిగులుతుంది.........జాగ్రత్త ......సుమా !

*Genesis(ఆదికాండము) 3:17-* ఆయన ఆదాముతో నీవు నీ భార్య మాట విని తినవద్దని నేను నీ కాజ్ఞాపించిన వృక్షఫలములు తింటివి గనుక నీ నిమిత్తము నేల శపింపబడియున్నది; **ప్రయాసముతోనే నీవు బ్రతుకు దినములన్నియు దాని పంట తిందువు;**